## సైకో వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం

- ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన సీఎం జగన్
- కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

2




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



## తిరుపతి నెల్లూరు



మంగళవారం 14 నవంబర్ 2023 పేజీలు : 6




## కల్పవృక్ష వాహనంపై ..
# పద్మావతి అమ్మవారు

- శ్రీ రాజమన్నార్ అలంకారంలో భక్తులకు అభయం
- హనుమంతుని వాహనంపై పట్టాభిరాముని అవతారం
- అంగరంగ వైభవంగా కార్తీక బ్రహ్మోత్సవాలు
- పోటెత్తిన భక్తజనం..అడుగడుగునా మంగళహారతులు
- కనులవిందుగా అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం అమ్మవారు శ్రీ రాజమన్నార్ అలంకారంలో చర్నాకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు. పాలకడలిని అమృతం కోసం మథించినవేళ లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఈ ఉదారదేవతావృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఖడ్గాన్ని, యోగదండాన్ని ధరించే గోపకిశోరుడిలా గోసంపదను పరిరక్షించే మంగళదేవత అలమేలుమంగ. మంగమ్మ పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని

....మిగతా 4 లో



## చెడ్డీ గ్యాంగ్ కదలికలపై..
# గట్టి నిఘా!

- అర్ధరాత్రి 12 గంటల నుంచి 5 గంటల వరకు చెడ్డీ గ్యాంగ్ ఆపరేషన్
- పగలు రెక్కీ.. రాత్రి చోరీలు
- కాలింగ్ బెల్ కొట్టిన, తలుపులు కొట్టిన డోర్ ఓపెన్ చేయవద్దు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- లేకుంటే.. పొంచిఉన్న ప్రమాదం
- అనుమానిత వ్యక్తులు తారాసపడితే సమాచారం అందించాలి
- తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

వివరాలు 4 లో..



## అతిథి గృహానికి...
# విద్యుత్ షాక్!

2

- ఎన్ని విమర్శలో..ఐనా మేము మారం
- ఇది కాళహస్తి దేవస్థానం అధికారుల తీరు

# డ్రైనేజీ సిస్టమ్.. వరస్ట్!

- నాయుడుపేటలో కంపుకొడుతున్న.. కాలనీలు
- అటు వెళ్లాలంటే.. ముక్కు మూసుకోవాల్సిందే..
- అస్తవ్యస్థంగా డ్రైనేజీ వ్యవస్థ.. ప్రజల ఆవేదన

2

నాయుడుపేటలో సైడు కాలువలు కంపుకొడుతున్నాయి. మురుగు కాలువల్లో చెత్తా చెదారం ఇతర వ్యర్థాలతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. సంబంధిత అధికారులు, పాలకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. *పాలకుల్లారా కాస్త లుక్కేయండయ్యా!*



ప్రజాప్రశ్న మంగళవారం 14 నవంబర్ 2023

- ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన సీఎం జగన్
- సైకో ప్రభుత్వం పోవాలి... సైకిల్ ప్రభుత్వం రావాలి
- వైసీపీ, అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు.. భయపడేది లేదు
- తెలుగుదేశం పార్టీ హయాంలోనే మెండుగా రాష్ట్రాభివృద్ధి
- నవరత్నాల పేరుతో ప్రజలను దారుణంగా మోసం చేసిన జగన్
- ప్రతి ఒక్కరూ ఓటుతో ... వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- 2024లో టీడీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి
- కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



# సైకో వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం



**కొడవలూరు, నవంబర్13(నేటి అక్షర) :** నవరత్నాల పేరుతో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను దారణంగా మోసం చేశాడని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. సోమవారం కోడవలూరు మండలంలోని రెడ్డిపాలెం, మానేగుంటపాడు, ఆలూరుపాడు గ్రామంలో ఆయన ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలోనే కోవూరు నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, వైసీపీ ప్రజలకు మోసపూరిత మాటలు చెబుతూ ప్రజా ధనాన్ని దోచుకుంటదని విమర్శించారు. అదేవిధంగా చంద్రబాబునాయుడు గారు అక్రమ అరెస్టు విషయంలో కూడా న్యాయమే గెలిచిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మూడున్నర సంవత్సరంలో వైసీపీ ఎలాంటి అభివృద్ధి చేయ లేదని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే అది ఒక్క టీడీపీ తోనే సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కోవూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్య క్షులు బద్వేలు వినీల్ రెడ్డి, గునపాటి మదుసూధన్‌రెడ్డి, శివ, కిష్టయ్య, భాస్కర్, దేగా రవి రెడ్డి, మం చాల శీనయ్య, మంచాల వెంకయ్య, మంచాల రాజేష్, కాకాణి శ్రీని వాసులు, ఈదూరు చెంగయ్య, ఈదూరు సుధీర్ కుమార్, ఈదూరు సాగర్, శోభన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అతిథి గృహానికి విద్యుత్ షాక్ !



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎన్ని ఆరోపణలు వచ్చినా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వస్వామి దేవస్థానం అధికారుల తీరు మాత్రం మారడం లేదు. సమస్య ఈ వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో పరిష్కారం చేయక పోవడం వీరి గొప్పదనం. రోజుకు 30 వేల మంది భక్తులు వచ్చే ఆలయానికి 300 గదుల వసతి కూడా లేదు. ఉన్న వసతి కూడా అందుబాటులోకి తీసుకురావడంలో దేవస్థానం వారు విఫలమవుతున్నారు. ఆలయానికి సమీపంలో జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం ఉంది. కింది భాగంలో ఉన్న గదులను అధికారులు, వీఐపీలు, వీవీఐపీలు ఉచితంగా ఇష్టం వచ్చినంత కాలం వాడుకుంటారు. వాడుకుంటున్నారు కూడా. మొదటి, రెండు అంతస్థులు భక్తులకు అద్దెకు గదులను ఇవ్వడం జరుగుతుంది. అయితే వారం రోజులుగా మొదటి, రెండవ అంతస్తులో ఉన్న గదుల్లో నీటి కొళాయిలకు విద్యుత్ షాక్ కొడుతోంది. వారం రోజులు పాటు గదులను అద్దెకు ఇవ్వలేదు. అధికారులు, ఎలక్ట్రికల్ వారు పరిశీలించి, పరిశోధించి ఏమీ తేల్చలేక పోయారు. సమస్య గుర్తించలేక పోయారు. అదీ వీరి సామర్థ్యం. అయితే సోమవారం తిరిగి గదులను అద్దెకు ఇవ్వడం ప్రారంభించారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని పరిష్కరించలేక పోవడం దేనికి నిదర్శనమో. అంతేకాకుండా సమస్యను పరిష్కారం చేయకనే తిరిగి అద్దెకు గదులు ఇవ్వడం. భక్తులకు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో. విశేషం ఏమిటంటే అదే అతిథి గృహంలో ఇవో సాగర్ బాబు ఒకటిన్నర సంవత్సరంగా ఉండడం.

## పేటలో డ్రైనేజీ సిస్టమ్.. వరస్ట్!



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మున్సిపాలిటీలోని పలకాలనీల్లో డ్రైనేజీ కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. దీనితో ఆయా కాలనీల్లో కంపు కొడుతుంది. డ్రైనేజీ కాలవల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయి మురుగు పారకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పారిశుధ్య నిర్వహణపై పర్యవేక్షణ కొరవడడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని లోతువానిగుంట ప్రాంతంలోని ప్రధాన డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. డ్రైనేజీ కాలవలను శుభ్రం చేయించడంలో అటు పాలకులు, ఇటు అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లోతువాని గుంట ప్రధాన డ్రైనేజ్ కాలువ చివర రోడ్డుకు అడ్డంగా ముక్కాలడుగు పైపు మాత్రమే వేసి ఉన్నారు. దీనితో ఆ ప్రాంతంలోని డ్రైనేజీ కాలవలో చెత్తాచెదారం నిత్యం నిలిచిపోతుంది. దీనికి తోడు చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. ముక్కుపుటాలు అదిరిపోయే ఈ దుర్గంధం కారణంగా అంటువ్యాధులు ప్రభలు తాయని ఆ ప్రాంత ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రధాన డ్రైనేజీ కాలవ చివర వేచి ఉన్న ముక్కాలడుగు పైపు తీసివేసి నూతనంగా కాలువ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే బీసీ హాస్టల్ ముందు డ్రైనేజీ కాలువ అస్తవ్యస్తంగా వ్యర్థాలతో నిండిపోయి ఉంది. సంబంధిత అధికారులు చొరవ చూపి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 14 నవంబర్ 2023

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో దీపావళి సంబరాలు




**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, రామచంద్రా పురం మండలం అనుప్పల్లి పంచాయతీ రేకల చేను, గోకులాపురం,ఉప్పులి వంక, గడ్డ కింద పల్లి గ్రామాల్లో రోటరీ క్లబ్ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఆదివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటగా రోటరీ క్లబ్ సభ్యులందరూ శ్రీ జన్మస్థల శివుని దర్శించుకుని, గ్రామస్తులతో కలిసి సాంప్రదాయ గ్రామీణ క్రీడల లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తదుపరి గ్రామీణ మహిళల స్వయం సమృద్ధి మరియు రైతుల ఆర్థిక అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సెక్రటరీ సోము రవికుమార్ మాట్లాడుతూ దీపావళి సంబరాలు దత్తత గ్రామాల ప్రజల మధ్య జరుపుకోవడం తమకంతో ఆనందంగా ఉందని, ఈ నాలుగు గ్రామాల్లోని మహిళల సర్వతో ముఖాభివృద్ధి కోసం ఇప్పటికే టైలరింగ్, బ్యూటీషియన్ మొదలగు కోర్సులలో ట్రైనింగ్ ఇప్పించామని,భవిష్యత్తులో ఫోటో ఫ్రేమ్ తయారీ, మార్కెటింగ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, రైతుల అభివృద్ధి కోసం అధునాతన పద్ధతిలో వ్యవసాయ శాస్త్రవేత్తల సహాయంతో రైతులకు శిక్షణ ఇప్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జన్మస్థల శివాలయం ట్రస్ట్ చైర్మన్ కొర్లకుంట గురునాథరెడ్డి,మరియు ట్రస్ట్ సభ్యులు,ప్రముఖ న్యాయవాది మట్టా పురుషోత్తం రెడ్డి, తిరుపతి సంకల్ప హాస్పిటల్ బండ్ల సోమేశ్వర్, రోటరీ క్లబ్ సభ్యులు మాగం హేమచంద్ర,దామోదర గుప్త, కరుణానిధి, రాజేష్ కుమార్, సుదర్శన రాజు, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గౌరీ వ్రతం పూజలు



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలంలోని అన్ని ప్రదాన ఆలయాల్లో ఘనంగా గౌరీ వ్రతం పూజలు నిర్వహించారు. నరకచతుర్దశి ఆదివారం బందువులు ఇంట్లోని పిల్లలు ఉల్లాసంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. దీపావళి రోజైన సోమవారం మహిళలు తమ ఇండ్లలో పూజలు నిర్వహించి ఆలయాలకు వెళ్ళి గౌరీ వ్రతం గావించి పూజలు నిర్వహించారు. పట్టణంలో ప్రదాన ఆలయాలు అయిన పుట్టాలమ్మ ఆలయం, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయం, శిరిడి సాయిబాబా ఆలయం, ముక్కోటి అగస్త్రేశ్వర స్వామి ఆలయాలలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని గౌరీ వ్రతంలో పాల్గొని పూజలు చేశారు.

# అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య







**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట పట్టణంలో సరికొత్త హంగులతో పునర్నిర్మిస్తున్న అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి. భవన పునర్నిర్మాణంలో పాటిస్తున్న నాణ్యతను స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆకాశదీపం వెలిగించిన ఎమ్మెల్యే బియ్యపు దంపతులు



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభం కానుండడండంతో సోమవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మసూద్ రెడ్డి దంపతులు ఆకాశదీపం వెలిగించారు. ఈ కార్యక్రమంలో పాలక మండల చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఈవో సాగర్ బాబు, వేద పండితులు ప్రధాన అర్చకులు వేదమంత్రాలు చదివారు ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు దేవస్థానం అధికారులు భక్తులు ఆకాశ దీపాన్ని దర్శించుకున్నారు.

# దోపిడీ గురించి ప్రశ్నిస్తే దాడులు చేయడం అన్యాయం



జనసేన నాయకులు గునుకుల కిషోర్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే నాన్బెయిలబుల్ కేసులు. ఇది వైసిపి అవలంబించే విధానంఆత్మకూరు నియోజకవర్గం, దువ్వూరు గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ పై ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు గాను వైసిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ తరఫున సోమవారం స్థానిక గాంధీ బొమ్మ వద్ద నుంచి అంబేద్కర్ బొమ్మ వద్ద వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ.కొంత మంది వైసీపీ నాయకులు బరితెగించి పోయారు,అక్రమ ఇసుక రవాణాల గురించి ప్రశ్నిస్తే దాడులు.అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే నాన్బెట్కెలబుల్ కేసులో బనాయిస్తున్నారు.గత ఆరు నెలలుగా జిల్లాల్లో వివిధ ప్రాంతాలు ఇసుక దోపిడీ గురించి పలుమార్లు జనసేన పార్టీ తరఫున ప్రశ్నించినా ప్రభుత్వ అధికారులు స్పందన కరువైంది.ఎన్నికలు వస్తున్నాయి ఇంకా ఆత్రం పెరిగి వీలైనంతగా దోచుకుని అధికారం కోసం అవే అక్రమార్జ నను పణంగా పెట్టి మరలా గెలుస్తాం అనే బ్రమ లో వైసిపి నాయకులు ఉన్నారు.ఇక్కడ న్యాయం లేదు చట్టం లేదు వారు చేసిందే న్యాయం, చెప్పిందే చట్టంగా వ్యవహరిస్తున్నారు.ఎన్నికలు సమీపించే సరికి మరీ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు,ఇసుక గురించి జనసేన పార్టీ తరఫున ప్రశ్నించిన ఒక వీడియో ప్రపంచ వ్యాప్తంగా అధికారుల వైఫల్యాన్ని, వైసిపి ప్రభుత్వం అక్రమార్జనకు అద్దం పట్టినట్లు ఉఅంది.ఇంకా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంది.బిల్లులు లేవు పన్నులు లేవు తీసుకెళ్లిన ఇసుక తాళూకు సీరియల్ నంబర్లు లేని పత్రాలు కాల్చి వేయడం మనం పత్రికల్లో కూడా చూసాము.నమ్మి ఓటు వేసిన పాపానికి సహజ సంపద ను దోచుకునేందుకు లైసెన్స్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.దాడి పై చట్టప రంగా చర్యలు తీసుకొని,వైసిపి గుండాలను అరెస్టు చేసే వరకు కూడా మా నిరసనలు కొనసాగిస్తాం.గ్రామస్తులు దోచేది తమ సంపదనే అని తెలియక త మ రోడ్లు పోతున్నాయి అని మాత్రమే బాధపడుతున్నారు.జన సైనికులు ధైర్యం గా దోపిడీల పై నిలబడి,నిస్వార్థంగాప్రజలపక్షాన పోరాడుతున్నారు. ప్రజలంద రూ కూడా గమనించాలి. జనసేన పార్టీ సహజ సంపదలను కాపాడేందుకు ప్ర జాధనాన్ని దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వీలైనంత పోరాడుతుంది.ఈ దుర్మార్గపు వైసీపీ పాలనను చూడండి,ఇదే పాలన కొనసాగిస్తే మన బిడ్డలు ఇక్కడి నుంచి వలస పోవాల్సిన పరిస్థితి వస్తుంది.ఈ రాక్షస పాలనకు ప్రజలందరూ చమర గీతం పాడాలి.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని తరిమికొట్టాల్సిందిగా పిలుపునిస్తున్నాను.అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఆత్మకూరు ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్, నగర అధ్యక్షులు సుజయ్ బాబు, రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, సుందర్ రామిరెడ్డి, కోల విజయలక్ష్మి, నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి నాయకులు కృష్ణారెడ్డి, జనసేన పార్టీ నాయకులు రవి,,శేఖర్ రెడ్డి, నాగరత్నం,హరి రెడ్డి, హైమావతి, ,పూసల మల్లేశ్వరరావు,కె ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 14 నవంబర్ 2023



# చెడ్డి గ్యాంగ్ కదలికలపై గట్టి నిఘా

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతిలో చెడ్డి గ్యాంగ్ కదలికలపై పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కొందరు వ్యక్తులు చెడ్డీలు ధరించి కర్రలు కత్తులు పట్టుకొని సంచరిస్తున్నట్లు గుర్తించారు. నగర శివారులోని ఇళ్లను చెడ్డి గ్యాంగ్ టార్గెట్ చేస్తోందని చెప్పారు. ఉదయం పూట రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో చోరీకి పాల్పడుతుంటారని పోలీసులు వెల్లడించారు. అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల మధ్యలోనే చెడ్డి గ్యాంగ్ ఆపరేషన్ మొదలవుతుందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి నగరవాసుల్లో చెడ్డీ గ్యాంగ్ టెన్షన్ వెంటాడుతోంది. గత 3 రోజుల క్రితం ఆటో నగర్ లోని మారుతి షో రూంలో చోరీ కి ప్రయత్నించింది ఈ గ్యాంగ్. అక్కడేమి దొరక్కపోవడంతో వెళ్లిపోయిన ముఠా..రెండ్రోజుల క్రితం శ్రీవారి విల్లాస్‌లో చోరికి ప్రయత్నించింది. తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి దగ్గర ఉన్న శ్రీవారి విల్లాస్ నెంబర్ 31 లోకి అర్ధరాత్రి చెడ్డీ గ్యాంగ్ ముఠా చొరబడింది. ఇంట్లో నగదు, బంగారం ఏమి దొరకక పోవడంతో వెనుదిరింది. చెడ్డీ గ్యాంగ్ నగర శివార్లోని ఇళ్లను టార్గెట్ చేస్తోంది. పగటి సమయంలో రెక్కి నిర్వహించి, రాత్రి సమయంలో చోరీలకు ప్రయత్నిస్తోందని చెబుతున్న పోలీసు యంత్రాంగం ప్రజల్ని అప్రమత్తం చేస్తోంది. చెడ్డీ గ్యాంగ్ కోసం గాలిస్తున్న తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలంటోంది. ఎవరైనా తలుపుకొట్టినా, కాలింగ్ బెల్ కొట్టిన శబ్దం వస్తే తొందరపడి డోర్ ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎక్కడైన అనుమానిత వ్యక్తులు కనిపించినా, చెడ్డీగ్యాంగ్ గా భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ఇళ్లల్లోకి చొరబడి దోపిడీలకు పాల్పడే అత్యంత ప్రమాదకరమైె చెడ్డి గ్యాంగ్ అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడులకు తెగబడే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తోంది. నగర శివారు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర భయాందోళన వ్యక్తమవుతోంది. చెడ్డి గ్యాంగ్ ఫింగర్ ప్రింట్స్ ను సేకరించిన జిల్లా పోలీస్ అండ్ రంగం రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో పలుచోట్ల దొంగ తనాలకు పాల్పడిన చెడ్డీగ్యాంగ్ గా ఇదేనని భావిస్తోంది. ఈ మేరకు చెడ్డి గ్యాంగ్ ఆచూకీ కనుక్కునే పనిలో ఉన్నామంటున్నారు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి. తిరుపతిలో చెడ్డి గ్యాంగ్ కదలికలపై పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేశారు. తిరుపతిలోకి చెడ్డీగ్యాంగ్ ప్రవేశించినట్లు అనుమానిస్తున్నామన్నారు. ఆటోనగర్, చెర్లోపల్లి ప్రాంతాల్లో రెండు చోట్ల చెడ్డిగ్యాంగ్ చోరీలకు ప్రయత్నించిందని వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కొందరు వ్యక్తులు చెడ్డీ ధరించి కర్రలు కత్తులు పట్టుకొని సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. నగర శివారులోని ఇళ్లను చెడ్డి గ్యాంగ్ టార్గెట్ చేస్తోందని చెప్పారు. ఉదయం పూట రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో చోరీకి ప్రయత్నించడం జరుగుతుందన్నారు. అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల మధ్యలోనే చెడ్డి గ్యాంగ్ ఆపరేషన్ మొదలవుతుందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండి అనుమానితులుగా భావిస్తే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. పోలీస్ యంత్రాంగం మొత్తం చెడ్డి గ్యాంగ్ కదలికలపై అప్రమత్తంగా ఉన్నామన్నారు. పెట్రోలింగ్ పెంచి నిఘా కట్టుదిట్టం చేశామని చెప్పారు. చెడ్డి గ్యాంగ్ కదలికలను పరిశీలిస్తే రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో జరిగిన చోరీలకు పాల్పడిన వారిగా అనుమానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ఆనవాళ్లు కూడా సరిపోతున్నాయని, చెడ్డి గ్యాంగ్ లోని ముగ్గురు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారిగా భావిస్తున్నట్టు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

# కల్పవృక్ష వాహనంపై .. పద్మావతి అమ్మవారు

**(మొదటిపేజీ తరువాయి)**

అన్నమయ్య కీర్తించారు. కోర్కెలను ఈడేర్చే కల్పవృక్షంపై విహరిస్తున్న అలమేలుమంగ ఆశ్రితభక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తి. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి శ్రీ కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేశారు.

## హనుమంత వాహనంపై పట్టాభిరాముని అలంకారంలో

బ్రహ్మోత్సల్లో నాలుగో రోజైన సొమవారం రాత్రి హనుమంత వాహనంపై పట్టాభిరాముని అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం వద్దగల వాహన మండపంలో రాత్రి 7 నుండి 8 గంటల వరకు అమ్మవారి వాహనసేవ ఏకాంతంగా జరిగింది. హనుమంతుడు శ్రీరామచంద్రునికి అనన్యభక్తుడు. త్రేతాయుగంలో శ్రీవారు శ్రీరాముడిగా అవతరించారు. ఆదిలక్ష్మి సీతగా మిథిలానగరంలో అవతరించి, స్వామిని వివాహమాడింది. భూదేవి అంశ అయిన వేదవతి కలియుగంలో పద్మావతిగా అవతరించింది. తన జాడను శ్రీవారికి తెలిపిన మహాభక్తుడైన ఆంజనేయుని కోరికను తీర్చడానికా అన్నట్టు అలమేలుమంగ బ్రహ్మోత్సవాలలో హనుమంతున్ని వాహనంగా చేసుకుంది. హనుమంతుని వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యుడు, చంద్రగిరి ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జెఈఓ శ్రీ వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో కస్తూరి భాయి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శన

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాలు చక్కటి ప్రదర్శనలిచ్చాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 11 కళాబృందాల్లోని కళాకారులు సంగీత, నృత్య ప్రదర్శనలతో అలరించారు. తిరుపతి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు వివిధ దేవతామూర్తుల అలంకరణలతో, పలు అన్నమయ్య సంకీర్తనలకు చక్కటి కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. తిరుపతికి చెందిన మహిళలు కోయ డాన్స్ (ఎరుకులసాని వేషధారణలో), నెల్లూరు శ్రీ గురు కృప కళాక్షేత్రంకు చెందిన కళాకారులు లక్ష్మీ కౌతం నృత్య రూపకం ప్రదర్శించారు. తమిళనాడు సేలంకు చెందిన కళాకారులు వీర నాట్యం, గోపిక నృత్యం, మేల విన్యాసం, వైలాట్యం, రిబ్బన్ డాన్స్, నెమలి డాన్స్ తో భక్తులను పరవశింప చేశారు. టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, కళాబృందాలకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.





# శివయ్య సన్నిధిలో రష్యా దేశస్తులు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రష్యా దేశానికి చెందిన సూమరు పదిమంది మహిళా భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో 500 రూపాయల రాహు కేతు పూజను జరిపించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారు దర్శించుకున్న అనంతరం దక్షిణామూర్తి దర్గా ఆశీర్వాదం చేశారు. ఏఈఓ ధన్ పాల్, ఆలయ అధికారులు నాగభూషణం పాల్గొన్నారు.

# పంచమి తీర్థానికి విస్తృత ఏర్పాట్లు

- టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం



**తిరుపతి బ్యూరో(ప్రశ్న న్యూస్) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల చివరి రోజైన నవంబరు 18న పంచమితీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నట్టు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులో పంచమితీర్థం ఏర్పాట్లను జేఈవో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుష్కరిణిలో గేట్లు, పంచమితీర్థ మండపాన్ని, పద్మ సరోవరంను పరిశీలించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పుష్కరిణ లోనికి ప్రవేశించేందుకు, తిరిగి బయటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పంచమితీర్థానికి వచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పటిష్టంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల కోసం అన్నప్రసాదం కౌంటర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు తిరుచానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నవజీవన్ కంటి ఆసుపత్రి, పూడి రోడ్డు వద్ద భక్తులు వేచి ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న జర్మన్ షెడ్లను జేఈవో అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. జేఈవో వెంట సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ – 3 సత్యనారాయణ, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, విజివో బాలిరెడ్డి, అదనపు ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్, తిరుచానూరు సిఐ శివప్రసాద్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం అందజేత



**నెల్లూరు :** నెల్లూరులో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు చక్రపాణి, జిల్లా అధ్యక్షులు రాజగోపాల చారి లు కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత PRC బకాయిలు, APGLI, లోన్ల తో PF లోన్లు సకాలంలో విడుదల అయ్యేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు. అలాగే ఓ పి ఎస్ పునరుద్ధరణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పందిస్తూ.. అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. సాధ్యమైనంత మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

ప్రజాప్రశ్న
మంగళవారం 14 నవంబర్ 2023





## సుందరగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ధ్వజారోహణం

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పరిధిలోని ఐతేపల్లిలో వెలసిన శ్రీసుందరగిరి అయప్పస్వామి ఆలయం లో సోమవారం రాత్రి ఘనంగా ధ్వజరోహణం, దుర్గ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆలయ ట్రస్టీ పురుషోత్తం నాయుడు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్ జె.కృష్ణ కిషోర్, విర్కోబైయోటిక్ అధినేత మురళీకృష్ణారెడ్డి ఆనంద్ ఆదిత్య కుటుంబ సభ్యులనులను ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగే ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానించడానికి ప్రదాన అర్చకులు కేరళ (నంబూద్రి) త్రివిక్రమ్ వేదమంత్రాలు నడుమ కేరళ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించే విధంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శకల దేవతలను ఆహ్వానించటానికి ఆలయం లో నిర్వహించే ఈ రెండు రోజుల కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగాలని అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ధ్వజ స్తంభం పై ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయ ట్రస్టీ ధ్వజారోహణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. పూజాది కార్యక్రమాల అనంతరం విచ్చేసిన అయ్యప్ప భక్తులకు బిక్షా కార్యక్రమం నిర్వహించారు. కేరళ వాయిధ్య బృందాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వేణుగోపాల్ నాయుడు,మోహన్, చంద్ర, కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు (నంబూద్రి) ప్రధాన అర్చకులు త్రివిక్రమ్ బృందం అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో ధ్వజా రోహణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, అలయ పూజారులు, సిబ్బంది, తదతరులు పాల్గొన్నారు.

### బాలాజీ గార్డెన్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**ప్రజాప్రశ్న (నాయుడుపేట) :** నాయుడుపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్ లో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, గుంట మడుగు సుగుణమ్మ ల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు స్థానిక మహిళా నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ అరాచకాలను వివరించారు. అనంతరం చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాళ్లు భవాని, లక్ష్మి, సుజాత, సుభాషిణి,నాగమ్మ పాల్గొన్నారు.



# చెడ్డి గ్యాంగ్ కదలికలపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు



- సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కొందరు వ్యక్తులు చెడ్డీలు ధరించి కర్రలు కత్తులు పట్టుకొని సంచరిస్తున్నట్లు గుర్తించారు
- నగర శివారులోని ఇళ్లను చెడ్డి గ్యాంగ్ టార్గెట్ చేస్తోందని చెప్పారు
- ఉదయం పూట రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో చోరీకి పాల్పడుతుంటారని పోలీసులు వెల్లడించారు.
- అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల మధ్యలోనే చెడ్డి గ్యాంగ్ ఆపరేషన్ మొదలవుతుందని చెప్పారు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపిన

**చంద్రగిరి సిఐ రాజశేఖర్**

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆధ్యాత్మిక నగరం తిరుపతి నగరవాసుల్లో చెడ్డీ గ్యాంగ్ టెన్షన్ వెంటాడుతోంది. గత 3 రోజుల క్రితం ఆటో నగర్ లోని మారుతి షో రూంలో చోరీ కి ప్రయత్నించింది ఈ గ్యాంగ్. అక్కడేమి దొరక్కపోవడంతో వెళ్లిపోయిన ముఠా..రెండ్రోజుల క్రితం శ్రీవారి విల్లాస్‌లో చోరికి ప్రయత్నించింది. తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి దగ్గర ఉన్న శ్రీవారి విల్లాస్ నెంబర్ 31 లోకి అర్ధరాత్రి చెడ్డీ గ్యాంగ్ ముఠా చొరబడింది. ఇంట్లో నగదు, బంగారం ఏమి దొరకకక పోవడంతో వెనుదిరింది. చెడ్డీ గ్యాంగ్ నగర శివార్లోని ఇళ్లను టార్గెట్ చేస్తోంది. పగటి సమయంలో రెక్కి నిర్వహించి, రాత్రి సమయంలో చోరీలకు ప్రయత్నిస్తోందని చెబుతున్న పోలీసు యంత్రాంగం ప్రజల్ని అప్రమత్తం చేస్తోంది. చెడ్డీ గ్యాంగ్ కోసం గాలిస్తున్న తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలంటోంది. ఎవరైనా తలుపుకొట్టినా, కాలింగ్ బెల్ కొట్టిన శబ్దం వస్తే తొందరపడి డోర్ ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎక్కడైన అనుమానిత వ్యక్తులు కనిపించినా, చెడ్డీగ్యాంగ్ గా భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

ఇళ్లల్లోకి చొరబడి దోపిడీలకు పాల్పడే అత్యంత ప్రమాదకరమై చెడ్డి గ్యాంగ్ అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడులకు తెగబడే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తోంది. నగర శివారు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర భయాందోళన వ్యక్తమవుతోంది. చెడ్డి గ్యాంగ్ ఫింగర్ ప్రింట్స్ ను సేకరించిన జిల్లా పోలీస్ అండ్ రంగం రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో పలుచోట్ల దొంగ తనాలకు పాల్పడిన చెడ్డీగ్యాంగ్ గా ఇదేనని భావిస్తోంది. ఈ మేరకు చెడ్డి గ్యాంగ్ ఆచూకీ కనుక్కునే పనిలో ఉన్నామంటున్నారు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి. తిరుపతిలో చెడ్డి గ్యాంగ్ కదలికలపై పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేశారు. తిరుపతిలోకి చెడ్డీగ్యాంగ్ ప్రవేశించినట్లు అనుమానిస్తున్నామన్నారు. ఆటోనగర్, చెర్లోపల్లి ప్రాంతాల్లో రెండు చోట్ల చెడ్డిగ్యాంగ్ చోరీలకు ప్రయత్నించిందని వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కొందరు వ్యక్తులు చెడ్డీ ధరించి కర్రలు కత్తులు పట్టుకొని సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. నగర శివారులోని ఇళ్లను చెడ్డి గ్యాంగ్ టార్గెట్ చేస్తోందని చెప్పారు. ఉదయం పూట రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో చోరీకి ప్రయత్నించడం జరుగుతుందన్నారు. అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల మధ్యలోనే చెడ్డి గ్యాంగ్ ఆపరేషన్ మొదలవుతుందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండి అనుమానితులుగా భావిస్తే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.పోలీస్ యంత్రాంగం మొత్తం చెడ్డిగ్యాంగ్ కదలికలపై అప్రమత్తంగా ఉన్నామన్నారు. పెట్రోలింగ్ పెంచి నిఘా కట్టుదిట్టం చేశామని చెప్పారు. చెడ్డి గ్యాంగ్ కదలికలను పరిశీలిస్తే రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో జరిగిన చోరీలకు పాల్పడిన వారిగా అనుమానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ఆనవాళ్లు కూడా సరిపోతున్నాయని, చెడ్డి గ్యాంగ్ లోని ముగ్గురు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారిగా భావిస్తున్నట్టు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి . తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి మండలం పరిసర ప్రాంతాలలో రాత్రి పూట ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే చంద్రగిరి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరిన చంద్రగిరి సీఐ రాజశేఖర్. అలా ఎవరైనా కనిపిస్తే తక్షణమే ఈక్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలను కోరిన చంద్రగిరి సీఐ రాజశేఖర్ తెలిపారు.చంద్రగిరి పోలీస్ స్టేషన్ ల్యాండ్ లైన్ : 08772289020

సిఐ ఫోన్ నంబర్ : 9440796760

# అణగారిన వర్గాల విద్యాభివృద్ధే లక్ష్యం

- **బి.టి.ఏ నాయకులు**




**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** పూలే,అంబేడ్కర్ విధానాలతో అణగారిన వర్గాల విద్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని పలువురు బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి,టి,ఏ) నాయకులు తెలియజేశారు.సోమవారం నాయుడుపేట పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు పాఠశాలలో బి టి ఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు టి విశ్వనాథ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బీటీఏ కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ సామాజిక చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బిటిఏ నాయకులు పల్లం వేణుగోపాల్, ఈ ఆదినారాయణ లు బి టి ఏ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు ఐ.రమణయ్య (ఓజిలి) జిల్లా గౌరవ సలహాదారు మాధవ (వాకాడు) జిల్లా అధ్యక్షులు టి విశ్వనాథ్( పెనుమూరు ) అసోసియేట్ అధ్యక్షులు డి సిద్దయ్య (వెంకటగిరి ) వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజయ్య (వరదయ్యపాలెం ) ప్రధాన కార్యదర్శి జే వెంకటరావు (నాయుడుపేట) ఆర్గనైజింగ్ సెక్రటరీ కే రవి (చిట్టమూరు ) కోశాధికారి పి వెంకటయ్య (పాకాల ) ఆడిట్ సెక్రటరీ ఎన్ శివప్రసాద్ (పాకాల ) సిపిఎస్ కన్వీనర్ రాజేంద్ర (కోట ) జిల్లా మహిళా కార్యదర్శి పి సుశీలమ్మ (నాయుడుపేట)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా పి కస్తూరయ్య, పి వెంకటేష్, సిహెచ్ సుబ్రహ్మణ్యం, ఎం సి వెంకటయ్య, జి పెంచలయ్య జి చంద్రయ్య,టీవీ రమణయ్య,కే రమణయ్య,జి సుబ్బయ్య,వై నాగరాజు లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా డి మాల్యాద్రి, మేరీ స్టెల్లా, పేర్నాటి రామకృష్ణ, బి ఎన్ రాజశేఖర్, పీవీ కృష్ణయ్య, ఎం ఆర్ చక్రవర్తి, చిట్టేటి రమేష్, బీసీ చెంగయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, ఆదినారాయణ, పి రామకృష్ణ, ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.